

కిరణాల పరిష్వంగంలో రేకులువిచ్చి పకపకలాడే పుష్ప సుందరులు, వయసుకాని మనస్సులాగ పువ్వునుండి పువ్వుదగ్గరికి పయనించే సీతా కోకచిలుకలు—తరుణ వయస్కులకి ఏవో సందేశాలా, ఏవో అర్థాలా, పాఠాలా చెప్తూనే ఉంటాయి. వయసుపిల్లలకి ప్రకృతిలో పొద్దు పోకపోవడమేమిటి? అదిసరే. తోట ఎలా ఉంది? బాగా పెంచానా?" మృదువుగా నవ్వి అడిగింది.

"వయసుతోపాటు మనసూ బాగా ఎదిగిందన్న మాట!" ఆశ్చర్యమూ, ఆనందమూ ఒకేసారి కలిగాయి. "తోట ఎలా ఉందంటావా? నేను చెప్పేదేమిటి? కన్నెపిల్ల ప్రాపకంలో అందాలు చిందుతున్నానంటూంది తోట." కొంటెగా చూశాడు విశ్వేశ్వరి కళ్ళలోకి.

"ఊఁ అలాగేం?" పకపకనవ్వింది.

"అదిసరేకాని, విశూ, ఒక్కమాట చెప్పనా?" మాల పూర్తిచేసిజడలో సర్దుతూ తలెత్తింది

విశ్వేశ్వరి. "చెప్పు."

"సంధ్యవేళ పచ్చనితోటలో అందమైన అమ్మాయి ముందు కూర్చొంటే అబ్బాయి మనసేమంటుందో చెప్పనా? బాలికనుల వాడి చూపులూ, మధురాధరాల చిరుహాసాలూ, తేనె పలుకులూ అబ్బాయి మనసుని గారడీచేసి ఆడిస్తాయట. అందమైన అమ్మాయి అభిరుచులూ, ఊహలూ అబ్బాయి మానస వీణని మీటి వలపురాగం ఆలపింపజేస్తాయట. అవునా, విశా?" పూలసజ్జ అందుకొని చివ్వునలేచింది విశ్వేశ్వరి. "ఏమిటింత చొరవ? ఎవరిచ్చారు?" ముఖం చిట్లించి తీవ్రస్వరంతో అడిగింది.

"నేను తీసుకొన్న చొరవేమిటిప్పుడు?" అన్నాడు అమాయకంగా.

"వేరేచెప్పద్దు, రామకృష్ణా! వయసులోని ఆడపిల్ల కనిపించిందంటే..." కోపంతో వళ్ళుకొరికింది.

"అనవసరంగా ఆగ్రహిస్తున్నావుగానీ, మరీ అంతకోపంతెప్పించేమాటేమన్నాను, విశా? అయినా మనం అపరిచితులంకాదు. చిన్ననాటి స్నేహం మనది. ధైర్యంచేసి ఈమాత్రం చొరవ తీసుకొన్నందుకు క్షమించలేవా?" తేలిగ్గా నవ్వాడు. "నువ్వు నా ఒళ్ళోపడి ఆడుకొన్నదానివేకదూ, ఒకప్పుడు? ఆమాత్రం మనసు విప్పిచెప్పుకొనే అర్హతలేదా?" మెట్లుదిగి పోబోతున్న విశ్వేశ్వరి చెయ్యిపట్టుకొని జాలిగా అడిగాడు.

విశ్వేశ్వరిమోము గంభీరమైపోయింది. మెల్లగా స్పష్టంగా అంది: "అవును. ఆడుకొన్నాను. మొగుడూపెళ్ళాం ఆటకూడా ఆడుకొన్నామేమోకూడా!" స్వచ్ఛంగా నవ్వింది. "కానీ, నాటి బాల్యక్రీడలకీ, నేటి మనోవికారాలకీ అమాయకంగా ముడిపెట్టి మాట్లాడకు! ఆ ఘట్టంవేరు. ఈ దశవేరు. తల్లోడు తంగేడు పువ్వులు తలో పెట్టి నువ్వు తమాషా చూసిన నాడు హాయిగా తలూచిన విశ్వేశ్వరిని కాదు నేను. నువ్వు వానరావతారమెత్తి తోటల వెంట తిరిగిననాడు నీవెంట తిరిగి తోటవారితో తన్నులు తిన్న విశ్వేశ్వరినికాను.

"తనస్థానం, హద్దూ, అర్హతా నిర్ణయించుకోవలసిన వయస్సిది. పిచ్చిగా ప్రేమంటూ పడిచచ్చి యథార్థం విస్మరించవద్దు. దీని పరిణామం ఆలోచించు."

"విశా, పిచ్చి ప్రేమంటూ కొట్టిపారేయకు." వడి వడిగావెళ్ళిపోతున్న విశ్వేశ్వరి వెనకపడ్డాడు రామకృష్ణ. "పరిణామం ఆలోచించినా పెద్ద భయంకరమైన విషయంగా గోచరించడంలేదు నాకు. నీకు అంగీకారమైతే తేలిగ్గా, ఉభయులకూ శ్రేయస్కరంగా పరిష్కరిస్తాను."

"అదెలా పరిష్కరిస్తావు? వర్ణం ఒకటైనా శాఖవేరు. మతంవేరు. వీటి పట్టింపు నీకు లేకపోతే సంఘానికి ఉండదూ?" గాలికి రాలిన దేవగన్నేరు పువ్వు విశ్వేశ్వరి పాదాలక్రింద పడి నలిగిపోయింది, రామకృష్ణ మనస్సులాగే.

# విశ్వేశ్వరి

ఇంట్లోకి వెళ్ళిన విశ్వేశ్వరి తిరిగిరాలేదు. వరండామెట్లమీద కూర్చొన్న రామకృష్ణ హృదయం నిరాశావేదనలతో బరువెక్కింది. 'విశాకి బాగా కోపం వచ్చిందేమో? తనింత తొందరగా బయట పడిపోవలసిందికాదు' అనుకొన్నాడు. వెళ్ళిపోదామనుకొంటూండగా విశ్వేశ్వరి తల్లిమాటలు వినిపడ్డాయి.

"అవతల ఆ అబ్బాయిని కూర్చోబెట్టి నువ్వు ఇంట్లో కూర్చున్నావేమే, విశా? ఏమనుకుంటాడు పాపమతను? ఒక కంచంలో తిని, ఒక మంచంలో పడుకున్నవారు! ఇప్పుడతడితో మాట్లాడటానికి సిగ్గేమిటి?"

"తలనొప్పిగా ఉందమ్మా! అతణ్ణిపొమ్మని చెప్పు." విసుగ్గా అంది విశ్వేశ్వరి.

విశ్వేశ్వరి తల్లి బయటికి వచ్చింది. రామకృష్ణతో ఆకబురూ, ఈ కబురూ చెప్పి, తాము ఈ సంవత్సరం విశ్వేశ్వరి పెళ్ళిచేయాలనే సంకల్పంతో ఉన్నామనీ, వరాన్వేషణ జరుపుతున్నామనీ చెప్పింది. బరువుగా నిట్టూర్చాడు రామకృష్ణ. గది దగ్గరగా వెళ్ళి వెళ్ళొస్తానని చెప్పి విశ్వేశ్వరి నుండి సెలవు తీసుకొని బయల్దేరాడు.

రోజూ విశ్వేశ్వరిని కలుస్తూనే ఉన్నాడు రామకృష్ణ. రామకృష్ణ భయపడినంతకోపం విశ్వేశ్వరికి రాలేదు. ఆదరంగా పలకరించేది. నవ్వుతూ మాట్లాడేది. కానీ, తనకోరిక సఫలీకృతం చేయమని ప్రార్థించేందుకు ఎప్పుడూ ఏకాంతం లభించలేదు. విశ్వేశ్వరి ప్రయత్నపూర్వకంగానే ఆ అవకాశంలేకుండా చేస్తోందని గ్రహించాడు రామకృష్ణ. 'విశాకి నేనంటే ఇష్టమే. కానీ, అప్పుడప్పుడు ఆమెకళ్ళలో నీళ్ళు చిప్పిల్లేవెందుకు? అడిగితే నలుసు పడిందనో, వేడి చేసిందనో అబద్ధమాడుతుంది!' అని బాధపడ్డాడు రామకృష్ణ. విశ్వేశ్వరి వరస్థానంలో తనుకాక మరొకరిని ఊహించుకొన్నప్పుడు అర్థంకాని బాధావేశాలకు లోనయ్యేది అతని హృదయం.

సెలవలయిపోతూనే పట్నం వచ్చేశాడు రామకృష్ణ. విశ్వేశ్వరిపట్ల తన గాఢప్రేమ వ్యక్తపరుస్తూ తననే పరిస్థితిలోనూ నిరాశా దుఃఖాలకు లోను చేయవద్దని ప్రార్థిస్తూ ఉత్తరం వ్రాశాడు.

"ప్రియమైన విశా!

అక్కడ మనసువిప్పి మాట్లాడేందుకుగానీ, నా మనోరథం నెరవేర్చుకొనేందుకుగానీ నువ్వు నాకు అవకాశమీయలేదు. నన్నెందుకిలా బాధ పెడతావు, విశా? నేనంటేనీకు ఇష్టమేగదూ?

అనన్య సామాన్య ప్రచారం
గల తెలుగు వార పత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

నన్నిలా బాధించడంలో అర్థమేమిటి? తరుణ యువకుని ప్రేమ సీతాకోకచిలుకతో పోలుస్తారు. కానీ, నా ప్రేమ అంతక్షణికమూ, తేలికయినదీ కాదు. మనసారాకోరుతున్నాను. పవిత్రంగా ఆరాధిస్తున్నాను. నీకు నేనంటే ఇష్టమే! పెళ్ళంటే భయపడతావెందుకు? కులమత దేశాంతర వివాహాలే తలెత్తి మహోద్యమాలుండగా శాఖాంతర వివాహానికి జడుపెందుకు? అయినా, కొన్ని చిక్కులు లేక పోలేదిందులో. అయితే, మనం మనస్స్థైర్యంతో వాటిని ఎదుర్కోనలేకపోము. బాగా ఆలోచించు, విశా! నీ తల్లిదండ్రుల ఇష్టప్రకారం వారు తెచ్చిన వరుణ్ణి అంగీకరిస్తే ఈ రామకృష్ణ జీవితమే ముగిసిందనుకో. ఎక్కువగా వ్రాయను. బాగా ఆలోచించి నీ నిర్ణయం తెలియచేయి. అర్థంకాని నీ హృదయం విప్పి చెప్పి నా హృదయభారం తగ్గించు.

నా జాతకచక్రం తెలియపరిచే నీ ఉత్తరం కోసం ఎదురుచూస్తూ —

నీ రామకృష్ణ"

రామకృష్ణ ఆశించినట్లుగా విశ్వేశ్వరినుండి ఎటువంటి ఉత్తరమూ రాలేదు. అనుమానాందోళనలతోనే ఆ సంవత్సరం గడిపి పరీక్షలవుతూనే ఊరికివెళ్ళాడు. విశ్వేశ్వరి పెళ్ళి మరొకరితో నిశ్చయమైపోయినట్లు తెలిసి కుంగిపోయాడు రామకృష్ణ. నాటి సాయంకాలం శివాలయానికి వెళ్ళాడు.

ఇంటి తలుపు గడియ పెట్టిఉంది. తోటలోకి వెళ్ళాడు. నూతిలోనుంచి నీళ్ళుతోడి మొక్కలకు పోస్తోంది విశ్వేశ్వరి. రామకృష్ణను చూస్తూనే కొన్ని క్షణాలు వెలవెలబోయిందామె.

"ఎందుకిటువంటి నిర్ణయం తీసుకొన్నావ్, విశా?" రుద్ధస్వరంతో అడిగాడు.

జాజిపాదుకు నీరుపోసి బిందె చంకనుంచుకొని రామకృష్ణవైపు తిరిగింది విశ్వేశ్వరి. "బాగా ఆలోచించిన మీదటే ఈ నిర్ణయం చేశాను, రామకృష్ణా!" అంది మెల్లగా.

"అంతబాగా ఆలోచించిన విషయమేమిటి?" ఆవేశం, దుఃఖం సమపాళ్ళలో పొంగాయి.

ముఖం పక్కకు తిప్పుకొని అంది: "మన్నించు, రామకృష్ణా! అమ్మా, నాన్నా లేరు. గ్రామంలోకి వెళ్ళారు. రాత్రికిగాని తిరిగిరారు. ఈ సమయంలో ఎవరైనా మనల్ని చూస్తే బాగుండదు."

విశ్వేశ్వరిమాట వినిపించుకోకుండా చేయి పట్టుకొన్నాడు రామకృష్ణ. "ఏమాలోచించి నాకీ శిక్ష నిర్ణయించావు, విశా?"

రామకృష్ణ సజలనయనాలు చూసిన విశ్వేశ్వరి తీవ్రంగా చలించిపోయింది. ముఖం తిప్పుకొని జలజలా కన్నీళ్ళు రాల్చేసింది. కంపితస్వరంతో అంది ఇలా: "నిన్ను ప్రేమించడంలేదంటే అది ఆత్మవంచనే అవుతుంది. నువ్వంటే నాకు జాలి. ఆ జాలిలోనే ప్రేమ ఇమిడివుందని ఇప్పుడిప్పుడే గ్రహించాను. కానీ, నే నేమీ చేయలేను, రామకృష్ణా! కన్నవారి

కడుపులో చిచ్చురగల్చలేను. నా నుంచి బాంధవ్యం తెంచుకొంటేనేగాని నాన్నకి పూజారి పదవి నిలవదు. చూస్తూ వారినుండి మమతాను బంధాలు తెంచుకోలేను. ఒకవేళ వారిని దూరంచేసుకొని వచ్చినా వేరేవారిలో కలిసిపోగలనా? అతుకు పెట్టినట్టే అవుతుంది. రెంటికి చెడిన రేవడిలా అవుతుంది నాబతుకు.

"ప్రకృతి ధర్మానికీ, సంఘ ధర్మానికీ అనాదిగా సంఘర్షణ జరుగుతూనే ఉంది. స్త్రీ పురుషుల మధ్య ప్రేమ కులమతాలనూ, అంతస్తులనూ ఎరగదు. కానీ, మనం సంఘ జీవులం. సంఘధర్మాన్ని కాదని ప్రకృతి ధర్మాన్ని ఆశ్రయించి మనుగడ సుస్థిరంగా నిలుపుకొనలేము. రెంటిమధ్య నలిగిపోవలసిందేగాని సంఘధర్మాన్నుల్లంఘించి సుఖించలేం.

"స్వచ్ఛమైన ప్రేమ త్యాగాన్నపేక్షిస్తుంది. తనవారిపట్ల కృతఘ్నులు కాకుండా తనవారిపట్ల కర్తవ్యం నెరవేర్చుకొంటే మన సుఖత్యాగానికి అర్థం ఏర్పడుతుంది. అందుకే నా కర్తవ్యం గుర్తించి, నా భావి జీవిత నిర్ణయం నా తలిదండ్రులకే వదిలివేశాను. నువ్వూ అంతే చేయి. ప్రస్తుతానికి బాధ అనిపించినా మనిద్దరికీ ఇదే శ్రేయస్కరం కూడా."

వ్యథా పూరితమైన ఒక్క నిట్టూర్పు విడిచి వెనుదిరిగాడు రామకృష్ణ.

విశ్వేశ్వరి వివాహం కృష్ణమాచారితో జరిగిపోయింది.

రామకృష్ణ బి. ఎ. పూర్తి చేసుకొని ఇంటికి వచ్చాడు. తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు.

ఒకరోజు విశ్వేశ్వరినుండి వచ్చిన శుభవార్త రామకృష్ణను చాలా ఆనందపరిచింది. తనకు మగపిల్లవాడు కలిగాడనీ, బారసాలకు తప్పకుండా రమ్మనీ రామకృష్ణకు కబురుపెట్టింది విశ్వేశ్వరి. సకల లాంఛనాలతో బయల్దేరాడు రామకృష్ణ ఉత్సాహంగా.

రాజనగరుకు మైలుదూరంలోఉండేనాగవరమే విశ్వేశ్వరి అత్తవారిఊరు. విశ్వేశ్వరి అత్తవారిల్లు చూడటం రామకృష్ణ కదే ప్రథమం. విశ్వేశ్వరి ఇల్లు కనుగొనేసరికి—అది ఒక ధర్మసత్రం! విస్తుపోయాడు రామకృష్ణ.

సాదరంగా ఆహ్వానించి పీటవేసి కూర్చోబెట్టింది విశ్వేశ్వరి. కొన్ని నిమిషాలవరకూ ఏం మాట్లాడలేకపోయాడు రామకృష్ణ. చివరకు గొంతు పెగుల్చుకొని, "సత్రంకాపుర మేమిటి, విశూ? ఇల్లూవాకిలీ లేదూ?" అన్నాడు.

విశ్వేశ్వరి ఉదాసీనంగా చెప్పింది: "ఆయనకి అబ్బ ఇచ్చిపోయిన ఆస్తి ఏమీలేదు. తండ్రి చస్తూనే ముగ్గురన్నదమ్ములూ వేరుపడ్డారు. ఈయన చిన్నవారు. పెద్దగా చదువుకోకపోయినా ఎత్తులు, జిత్తులు తెలిసినవారుకూడా కాదు. ఉన్నదేదో ఆ పెద్దవాళ్ళిద్దరే చూసుకొని

# అసుర సంధ్య

## కమి శెట్టి

జవసత్వాలుడిగిన వృద్ధసూర్యుడు పశ్చిమ దిగ్వేదికపై
దంచుతున్నాడు ధర్మోపన్యాసం
దారీ తెన్నూ లేని చంచల మేఘ పరంపర
స్వీకరిస్తోంది తక్షణ సన్యాసం.

దూరంగా — తేజస్సుని త్రాగి కైపెక్కిన కొండలరాయుని
దొంగచాటుగా ముద్దిడబోయిన మబ్బుకన్నె
మూతి కాలి తొలగిపోయింది
కొండచాటున అప్పుడే మొలిచిన ఓ తార
చిలిపిగా అపహసిస్తోంది.
గాలికి చీలిపోయిన అరటాకులు
గోల చేస్తున్నాయి తోటలో
రెండు వైపులా నాగజెముళ్ళు మొలిచి
పళ్లేరుగాయలు పరుచుకున్నాయి బాటలో.

వెచ్చని దొంగ సారాలా
మందంగా భయంగా ప్రవహిస్తోంది కొండవాగు
నిమిషాని కోమారు కళ్ళల్లో
దుమ్ముకొట్టి పోతోంది సుడిగాలి.

కర్ణకుండలాలు తగిలించుకున్న తాటిచెట్లు
తమ రసాకృతులు చూసుకు మురిసిపోతున్నాయి,
సౌశీల్యాన్నీ, దానశీలతనూ చప్పుడు చేస్తున్నాయి.
ఆకులు మేకలు గొరిగేస్తే
అకాలశైశిరం వచ్చి
ఒళ్ళంతా ముళ్ళు మిగిలి జిగుళ్ళోడుస్తూ
కసిగా చూస్తున్నాయి నల్లతుమ్మలు.

ఆంజనేయావతారమని అభిమానిస్తే
కోతుల దండు చేసిన చేష్టలు చూసి
గొల్లుమంటున్నాడు యజమాని మామిడి తోపులో.

స్ఫోటకం పోసిన అందమైన అమ్మాయిలా
అజ్ఞానపు మబ్బుపట్టిన పున్నమిరేయిలా
నింగి నీలిమా, రాగారుణిమా ప్రసరించని జాడల్లో
ఏపుగా, దట్టంగా ఎదిగిన వేదనా వృక్షాల నీడల్లో
కక్షలు కత్తిరించిన అనురాగ లతలమధ్య
విద్వేషాల విషవాయువుల్లో వసివాడిన పూలమధ్య
స్తబ్దంగా పడివుంది పల్లెటూరు.

పనికిమాలిన కాకుల గోలలో,
డొక్కలు నిండని ఆలమందలు రేపిన ఎర్రదుమ్ములో
కనిపించని కత్తిపోటుతో మూల్గిన కవి హృదయం
దిగంతాల ప్రవహించిన రక్తారుణ గీతంలో,

బండ చాకిరితో బండబారిన శ్రామికుల
అలసిన కనుచూపులు ప్రసరించినంత మేర వినిపించే
ఆశాహీన, అర్థవిహీన మౌనజీవన సంగీతంలో
ప్రతి రోజూ అస్తమిస్తుంది ఆ ఊళ్ళో అసుర సంధ్య
అందాన్నీ, ఆనందాన్నీ ప్రసాదించలేని వంధ్య. ★

ఈయన్ని చెంబుతప్పెలతో సాగనంపారు. ఇల్లు పెద్దాయనకి పోయింది."

"ఊళ్ళో పెద్ద మనుషులులేరా, న్యాయం చెప్పేందుకు?"

"ఏవో అప్పులు సృష్టించారు."

"పోనీ, భూమీపుట్రా ఏమైనా..."

"అదేమీలేదు. పౌరోహిత్యమే మాజీవనం."

అప్పుడు కలయచూశాడు రామకృష్ణ గదంతా! కొద్దిపాటిసామానూ, ఓ పెట్టెతప్ప మరేదీ లేదాగదిలో. మధ్యాహ్నం పదకొండు కావచ్చినా వంట ప్రయత్నమేమీ లేనట్టుంది. గదిమాత్రం పరిశుభ్రంగా అలికి ముగ్గుపెట్టి ఉంది. వాకిటికి మామిడితోరణం కట్టారు.

ఆ గదిలోనే ఓ పక్క విశ్వేశ్వరి కొడుకు పొత్తిళ్ళలో నిద్రపోతున్నాడు. నిద్రలో ఉన్నవాణ్ణే ఎత్తుకొని రామకృష్ణ ఒళ్ళో పడుకోబెట్టింది విశ్వేశ్వరి. తల్లినోట్లోనుంచి ఊడి పడినట్టున్నాడు పాపాయి. రంగూ, పోలికంతా తల్లివే. బుగ్గలు అప్యాయంగా పుణికాడు రామకృష్ణ. పాపాయివంకే చూస్తూ అడిగాడు: "మీవారు లేరా?"

"ఈ ఊరి కరణంగారింట్లో పున్నమవ్రతం చేయించడానికి వెళ్ళారాయన. వారు వస్తేనే పొయ్యిమీదికి గిన్నె ఎక్కేది!" నవ్వింది విశ్వేశ్వరి.

ఈ దౌర్భాగ్య జీవితానికి ఆమె ఏమీ బాధ పడుతున్నట్టు కనపడలేదు రామకృష్ణకు. ఏ చీకూచింతా ఎరగని కన్నెముఖంలోని కళకళే ఆముఖంలో తాండవ మాడుతూంది.

"బారసాలకి ఎవరూ వచ్చినట్టులేదు?"

ఈసారి చిన్నబోయింది విశ్వేశ్వరిమోము. "అందర్నీ పిలిచేందుకు మా దగ్గరేముంది?" వ్యథితకంఠంతో అంది. "అమ్మ పురిటికి రమ్మంది. ఇక్కడ ఈయన బయట పౌరోహిత్యం జరుపుతూ, ఇంట్లో వంటావార్పూ చేసుకోలేరని రానన్నాను. అమ్మకీ, నాన్నకీ కోపంవచ్చి, పిలిచినా బారసాలకి రాలేదు."

"ప్చ్!" నిట్టూర్చాడు రామకృష్ణ.

"అయితే ఏమైందిలే? స్నేహితుడివీ, ఆప్తుడివీ నువ్వొక్కడివి వస్తే అందరూ వచ్చినట్టే! సంతృప్తిగా నవ్వింది.

విశ్వేశ్వరి భర్త కృష్ణమాచారి వచ్చాడు వంటసామగ్రితో సహా. మూడు కొట్టేసరికి భోజనాలు ముగించి విశ్రాంతిగా కూర్చొన్నారు. పాపాయికి తను తెచ్చిన వస్తువులు విశ్వేశ్వరి చేత ధరింపజేశాడు రామకృష్ణ. చీరా, రవికా విశ్వేశ్వరి చేతికి ఇస్తూ, "అమ్మ సెలెక్ట్ చేసింది నీకోసం" అన్నాడు.

తీసుకోటానికి కొద్దిగా మొహమాట పడింది విశ్వేశ్వరి.

"ఏమనుకోకు. నాకు తోబుట్టువు లెవరూ లేరు. ఆలోటు..." రామకృష్ణ గొంతు పూడుకుపోయింది.


# విశ్వేశ్వరి

"రామకృష్ణ మనసు నొప్పించకు, విశ్వేశ్వరీ!" అన్నాడు కృష్ణమాచారి. రామకృష్ణ కృతజ్ఞతగా చూశాడు అతనికేసి.

భర్త సహృదయతకూ, రామకృష్ణ ఆదరానికీ విశ్వేశ్వరి కళ్ళు చెమర్చాయి. మారుమాటాడక స్వీకరించి ధరించింది.

ఉన్నది కొద్దిసేపే అయినా ఆపేద దంపతుల అన్యోన్యతను కనిపెట్టాడు రామకృష్ణ. కృష్ణమాచారి సహృదయుడూ, అమాయకుడూ. భార్యను అమితంగా ప్రేమిస్తున్నవాడు. విశ్వేశ్వరి! విజ్ఞాన వివేకాలు కలిగివున్న స్త్రీ ఆమె. ఒకరిని దృష్టిలో ఉంచుకొని భర్త అంతరా లెంచదు. ఒక ఆగర్భ శ్రీమంతుని ఏకైక సంతానమైన తాను విశ్వేశ్వరి భర్త అయినప్పటికీ కృష్ణమాచారిపొందే అనురాగాదరణలే లభ్యమయ్యేవి తనకు ఆమెనుండి! అంతకంటే హెచ్చు ఏమీ ఉండేదికాదు.

చిత్రం—ఎస్. జయదేవ్ బాబు (మద్రాసు-21)




విశ్వేశ్వరి అపూర్వమైన వ్యక్తిత్వానికి లోలోననే అంజలిఘటించాడు రామకృష్ణ.

విశ్వేశ్వరి కొడుక్కు మల్లిఖార్జునాచారి అని నామకరణం చేశారు. ఆ దంపతుల వద్ద సెలవు తీసుకొని బయల్దేరుతూ పాపాయిని ముద్దాడినట్టు చేసి ఓ ఏభై రూపాయలు వాడి పక్కనపెట్టాడు రామకృష్ణ, ఎవరూ చూడకుండా. విశ్వేశ్వరి అభిమానవతి! చేతికి ఇస్తే తీసుకోదని తెలుసు రామకృష్ణకు.

పొద్దుగుంకేసరికి ఇల్లు చేరాడు రామకృష్ణ. తెల్లవారుతూనే పిడుగులాంటి వార్త వచ్చిపడింది. తెల్లవారుజామున లేచి రాజనగర్‌కు వస్తూన్న కృష్ణమాచారిని దారిలో ఉన్న ఈత ఒంపులో దాగివున్న దొంగలు తల పగలగొట్టి అతడి దగ్గరున్న ఏభై రూపాయలు దోచుకు పారిపోయారనీ, అతణ్ణి కొనప్రాణంతో ఎవరో ఇల్లు చేర్చారనీ తెలిసింది. సంగతి కొద్దిగా అర్థం చేసుకొన్నాడు రామకృష్ణ. గుర్రం వేసుకొని అదురుతూన్న గుండెలతో నాగవరం వెళ్ళాడు. అతను వెళ్ళేసరికే అంతా అయిపోయింది.

కొయ్యబారి నిల్చుండిపోయాడు రామకృష్ణ. విశ్వేశ్వరి బావురుమంది. ఏడుస్తూనే చెప్పింది: "నువ్వు వెళ్ళిన కాస్సేపటికి బాబుని ఎత్తుకోబోయాను. పొత్తిళ్ళలో ఏభై రూపాయలు కనిపించాయి. మా పేద సంసారం చూచి జాలిపడి ఆడబ్బు ఉంచావని గ్రహించాను. 'ఒక్క ఏభై రూపాయలు జీవితమంతా సంసారం సాఫీగా నడుపుతాయా? ఒకరి ఋణం మనకెందుకు? వద్దు. రామకృష్ణకి ఇచ్చి రండి' అన్నాను. వారు అంగీకరించారు. తెల్లవారుతూనే డబ్బు తీసుకొని వారు నీ దగ్గరికి బయల్దేరారు. ఇంత ప్రమాదం దాపురిస్తుందని నాకేం తెలుసు?"

విశ్వేశ్వరి ముందు దోషిలా నిలబడ్డాడు రామకృష్ణ. "విశూ, నీ కుంకుమపూలు నేనే తుడిచానా?" పసివాడిలా బావురుమన్నాడు, విశ్వేశ్వరి చేతులు రెండూ పట్టుకొని.

కాలపురుషుడు వికృతంగా నవ్వాడు. అదే నెలలో రామకృష్ణను మాతృవిహీనుణ్ణి చేశాడు. ఇంటికి ఆడదిక్కులేకుండా అయిపోయింది. కొడుకు చెయి కాల్చుకోవడం చూస్తూంటే మాధవరావుకు కోడలిని తెచ్చుకోవాలనిపించింది వెంటనే. తండ్రి పెళ్ళి విషయం కదిపినప్పుడల్లా నిర్లిప్తంగా ఊరుకొన్నాడు రామకృష్ణ. అతడి మనసు పూర్తిగా వికలమైపోయింది. ఒకయంత్రంలా జీవితం సాగిస్తున్నాడు. విషాదమేగానీ, ఆనందమేగానీ శ్రుతిమించితే ఒకవిధమైన నిర్వేదం ఆవహిస్తుంది మనిషిని.

పెళ్ళి చేసుకోమని ఎవరు నిర్బంధించినా వినని కొడుకును లొంగదీయగలవ్యక్తి విశ్వేశ్వరి ఒక్కతే అని తెలుసు మాధవరావుకు. విశ్వేశ్వరి మాట కొడుకు తీసివేయడని రావుగారి ధృఢ నమ్మకం. కొడుకుతో ఆ ఊరే వచ్చివున్న

విశ్వేశ్వరి దగ్గరికి వెళ్ళారు రావుగారు. విశ్వేశ్వరికి కొడుకు పరిస్థితి అంతా తెలిపారు.

"వాడు మన మనిషేకాదమ్మా, విశ్వేశ్వరీ! 'నవ్వు' అన్నది వాడి ముఖంలోనుంచి ఎన్నడు మాయమైందో? ఎప్పుడూ ఏదో దీర్ఘాలోచనలో ఉంటాడు. పెళ్ళి విషయం కదిపితే 'చేసుకోవాలనిలే'దంటాడు. ఆకాలేజీ చదువులకి వెళ్ళి ఏం కాలబెట్టుకు వచ్చాడో? ఎవతె మనసు విరిచేసిందో తెలియదు. మీ అత్తయ్య బతికివున్నప్పుడే చూచాయగా అడిగితే, 'ఏంలే'దంటూ తప్పుకొన్నాడట. ఏంలేకపోతే పెళ్ళెందుకొద్దంటాడు, విశ్వేశ్వరీ?"

బరువుగా నిట్టూర్చి ఊరుకొంది విశ్వేశ్వరి.

"ఇంటికి ఆడదిక్కు లేదు. మా మేనకోడలే ఉంది. మహాలక్ష్మి. పనీపాటా తెలిసిన పిల్ల. నువ్వు ఎలాగైనా వాణ్ణి పెళ్ళికి ఒప్పించాలి. నీమాట వాడు కాదనడు" అని ఎంతగానో చెప్పి ఆకార్యభారం ఆమెకు అప్పగించి వెళ్ళిపోయారు రావుగారు.

మరునాడు రామకృష్ణకు కబురుపెట్టింది విశ్వేశ్వరి. వచ్చాడు రామకృష్ణ. తండ్రి వచ్చిపోయిన విషయం అతనికి తెలిపింది. విని మౌనంగా ఊరుకొన్నాడు రామకృష్ణ.

నెమ్మదిగా చెప్పింది విశ్వేశ్వరి: "ఆశించినవెన్నో అందుకోలేము మనం. అంతమాత్రాన అశాంతికి తావిచ్చి, కోరి జీవితం నరకం చేసుకోరాదు. సాధ్యమైనంతవరకు జీవితం ఆనందమయం చేసుకోడానికే ప్రయత్నించాలి. నీ ప్రవర్తన నిన్ను బాధించడమేగాక నిన్ను ప్రేమించేవారిని కూడా బాధిస్తోంది. మరీ ఏకాంతంలో ఉండి కుమిలిపోక పెళ్ళిపేరంటం అనుకొని సంసారలంపటం తగిలించుకొంటే తప్పకుండా కొంతమరుపు తగులుతుంది గత జీవితం. నిన్ను ప్రేమించేవారందరికీ శాంతినిస్తుందీ విషయం. నామాటకాదనకు. పెళ్ళి చేసుకో."

తనవల్ల బాధకు గురైన వారి మాటన్నా తను ప్రేమిస్తున్న వారిమాటన్నా మనిషికి గురి ఏర్పడుతుంది. విశ్వేశ్వరిమాట తీసివేయలేదు రామకృష్ణ. తెల్లబట్టల్లో కుంకుమ కోల్పోయిన ముఖంతో విశ్వేశ్వరి కనిపించినప్పుడల్లా అందుకు పరోక్షంగా తనే కారణం గదా అని శోకిస్తాడు రామకృష్ణ. ఆమె మాట తీసివేసి ఆమె నింకా బాధించలేడు!

మహాలక్ష్మితో రామకృష్ణ వివాహం జరిగిపోయింది.

* * *

గత జీవిత పునశ్చరణలో రామకృష్ణ హృదయం కదిలిపోగా అప్రయత్నంగానే కళ్ళు అశ్రుతప్తములైనాయి.

"ఏం, నాన్నా, ఏడుస్తున్నావ్?" సురేఖ అమాయకంగా అడిగింది.

"అబ్బే, ఏంలేదమ్మా!" తొట్రుపాటుతో భుజంమీదున్న ఉత్తరీయం అంచుతో కళ్ళొత్తుకొన్నాడు రామకృష్ణ.

తండ్రి నడుంచుట్టూ చెయ్యేసి, "మరే, నాన్నా, మల్లిగాడు.." అని ఏదో చెప్పబోయింది సురేఖ కళ్ళు తిప్పుతూ.

కూతురు నోటిని మూస్తూ, "అలా అనకూడదమ్మా. తప్పుకదూ? విశా అత్తయ్య కొడుకుని మల్లిగా అనచ్చా? మల్లిఖ్ బావా అనాలి" అని బుజ్జగించాడు రామకృష్ణ.

## 2

నాడు శివరాత్రి. సంధ్య పడుతూనే రాజనగర్ పౌరులందరూ శివ దర్శనానికి వస్తున్నారు. స్వామికి కొబ్బరికాయా, పూలూ సమర్పించి తీర్థ ప్రసాదాలందుకొని వెళ్ళుతున్నారు.

నుడు గుడ్లప్పగించి చూస్తున్న వాడల్లా తల్లీ బిడ్డలు దగ్గరికి రావడం గుర్తించి చూపులు తిప్పుకొన్నాడు.


సురేఖ చేతిలోని బుట్ట అందుకొన్నాడు మల్లిఖ్. కొబ్బరికాయ కొట్టి స్వామికి సమర్పించి తల్లీ కూతుళ్ళకు తీర్థ ప్రసాదాలిచ్చి నిల్చున్నాడు.

మహాలక్ష్మి విశ్వేశ్వరిని పలకరించేందుకు వెళ్ళింది.

అప్పుడే ఫల పుష్పాలతో వచ్చిన ఓ భక్తురాలికి తీర్థ ప్రసాదాలిచ్చి పంపేశాడు మల్లిఖ్.

ఇంకా అక్కడే ఉన్న సురేఖ "మల్లిఖ్ బావా, దేవుడి పువ్వు లివ్వు" అంది శివలింగంకేసి చూపుతూ.

"ఏం? రెండు జడల్లో తట్టెడు పువ్వు




చిత్రం—ఎ. సత్యం (హైదరాబాదు)

తాతగారికి కొద్దిగా అస్వస్థతగా ఉండటం మూలాన మల్లిఖార్జునుడే నాడు శివార్చన చేశాడు. సాయంత్రం కూడా అతనిమీదే పడింది ఆ కార్యభారం.

వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలిచ్చి పంపుతున్నాడు మల్లిఖ్. మహాలక్ష్మి వెంట సురేఖ రావడం కనిపించింది—చేతిలో పువ్వులూ, కొబ్బరికాయా ఉన్న బుట్టతో. ముదురు నీలి పరికిణీపై లేతాకు పచ్చ ఓణీ వేసింది. రక్తవర్ణం జాకెట్టు వేసుకొంది. విరిసిన పద్మంలాంటి వదనమూ, ధనుస్సులా వంగిన కను బొమలూ, నీలి కలువలవంటి కనుదోయీ, సన్నని ఎర్రని చిన్న పెదవులూ, పరిపూర్ణ యువ్వనం నింపుకొన్న అవయవ సౌష్ఠవమూ కలిగిన సురేఖ వయ్యారంగా తల్లి పక్కన నడుస్తున్నదల్లా ఆలయం మెట్లు ఎక్కుతూ సెలయేటి చిలిపి గంతులే వేసింది. మల్లిఖార్జు

లుండగా ఇవెక్కడ తక్కువబడ్డాయి?"

'దేవుడి పువ్వు లిమ్మంటే తట్టెడు పువ్వులంటాడేం?' చురుగ్గా చూసింది అతనికేసి. "ఉహూఁ! అది కాదు, మల్లిఖ్ బావా! బోడి గుండుమీది పిలకకి దండ కట్టి—ఆ అందం చూద్దామనీ." పెదవులు తమాషాగా తిప్పి అంది.

"ఏయ్!" కోపంతో విసురుగా చెయ్యెత్తాడు మల్లిఖ్. ముఖం ఎర్రగా కందిపోయింది. పళ్ళు పట పట కొరికాడు.

నిజంగా కొడతాడేమోనని భయపడ్డ సురేఖ అతడి చెయ్యి క్రిందికి వాలిపోవడంతోటే పక పక నవ్వింది. "ఈ పిలకజుట్టు బాపడికి అంత ధైర్యం కూడానా? అహాహా. ఆ హాహా."

"ఏయ్!" మల్లిఖ్‌లోని పురుషత్వం ఒక్కసారి గర్జించింది. విసురుగా ఎత్తిన చెయ్యి తల్లీ, మహాలక్ష్మి కలిసిరావడం చూసి గుండుమీదికి పోనిచ్చి పిలక దువ్వాడు.

ఎమ్. ఎ. డిగ్రీ పొందబోతున్న ఆత డంటే సురేఖకు తమాషా. ఎప్పుడు కలిసినా ఏడిపించక మానదు. తల్లీ వాళ్ళూ రావడం గమనించి ఏమీ ఎరగనట్టే, "పువ్వు లివ్వు, బావా!" అంది సురేఖ.

కిక్కురు మనకుండా శివలింగం చుట్టూ చుట్టిన మాలల్లో ఒకటి తీసిచ్చాడు మల్లిఖ్.

'చక్కగా శిక్షించాను!' అన్నట్టు సగర్వంగా చూసి తల్లివెంట కదిలింది సురేఖ.

'గడసరి! నోటికి పొగరు! ఆ తండ్రిగారి గారాబం మరీను. మెట్రిక్ ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యానని విర్రవీగుడు. కాలేజీలకి పంపి చదివించివుంటే పట్టపగ్గాలే ఉండేవి కాదు. ఛ! పొడు పిల్ల. మరెవరున్నా నా పరువు పోయి వుండేది. ప్చ్! దీనికి శాస్తి చేసే దినం రాక పోతుందా?' అవమానంతో ఉడికిపోయింది మల్లిఖ్ హృదయం.

మహాలక్ష్మిని సాగనంపి వచ్చిన తల్లి వెనకే వెళ్ళాడు మల్లిఖ్, ఇంట్లోకి.

"అమ్మా!" మల్లిఖ్ ఆగిపోయాడు.

"ఏం, నాయనా?" అంది తల్లి ఆదరంగా.

"మరే, అమ్మా, మరే...." కాస్సేపు నీళ్ళు నమిలి ఎలాగో ధైర్యం చేశాడు. "ఛ! పిలక ఏం బాగాలేదు. క్రాప్ పెట్టుకొంటానమ్మా" అన్నాడు గోముగా.

సంధ్య దీపం వెలిగించి ఇటు తిరిగింది విశ్వేశ్వరి. చిరునవ్వుతో "ఇప్పు డా ఆలోచ నెందుకొచ్చిం దిరా?" అంది.

మల్లిఖ్ గతుక్కుమన్నాడు.

"ఊరుకో. తాతయ్యవింటే చీవాట్లేస్తాడు."

# విశ్వేశ్వరి

చిన్నగా మందలించింది.

"కాదమ్మా.....అందరూ నవ్వుతూంటే..... నాకు సిగ్గేస్తుందమ్మా."

"ఇన్నాళ్ళూ లేనిది ఇప్పు డెవర్రా నవ్వేది?" తాతగారి మాటలు ప్రక్క గదిలోనుంచి దూసుకు వచ్చాయి.

'ఈ ముసిలాళ్ళ కేం తెలుసు, పడుచువాళ్ళ బాధ? ప్చ్!' విసుక్కొంటూ బయటికి వెళ్ళి పోయాడు మల్లిఖ్.

## 3

"మల్లిఖార్జునా, కొంచెం చేనువైపు వెళ్ళి చూసిరా, నాయనా! గొడ్డూ గోదా చేలో పడితే ఉన్నది హరహరా అయిపోతుంది" అని చెప్పింది విశ్వేశ్వరి కొడుకుతో.

"అలాగేనమ్మా." జోళ్ళేసుకొని బయల్దేరాడు మల్లిఖార్జునుడు.

వరిచేలు ఊరికి అట్టే దూరంలేవు. శివా లయం అంచునే వరిపొలాలు.

చేనంతా తిరిగి చూశాడు. పశువులు లేవు.

ఈ మూడెకరాల భూమి దేవస్థానం మాన్యం. తాతగారు దృఢంగా ఉన్నన్నాళ్ళూ ఇవన్నీ అవలీలగా చూచుకొనేవారు. ఆయన ఒంట్లో జవసత్వాలు ఉడిగాయి. ఏడాదిక్రింద అమ్మమ్మ పోవడంతో మరీ కుంగిపోయారు.

ఆకాశంనిండా దట్టంగా మబ్బులు ముసురు కొంటున్నాయి. సన్నని పిల్లగాలులు వీస్తున్నాయి. పక్షులు ఉల్లాసంగా పల్టీలు కొడుతున్నాయి. మనోజ్ఞంగా ఉంది ప్రకృతి.

సన్నగా కూనిరాగం తీస్తూ ఒడ్డుమీద కూర్చొన్నాడు మల్లిఖార్జునుడు.

వరిచేలమధ్య ఒడ్డుమీద వయ్యారంగా వస్తూంది ఓ యువతి, బిందె చంక నుంచుకొని.

'కాలవ నీటికోసం కాబోలు!' అనుకొన్నాడు. ఆమె చేరువౌతూంటే సురేఖగా గుర్తించాడు. 'బాగా చిక్కింది. ఏడిపించి పంపాలుండు!' అనుకొన్నాడు మనసులో. ఒక్కసారి తన ఉంగరాల క్రాప్ సర్దుకొన్నాడు సగర్వంగా.

"ఆకాశం మబ్బు పట్టింది. వర్షం వస్తే తడిసిపోవూ? తీరిగ్గా ఇప్పుడు బయల్దేరావు, నీళ్ళకు?"

సురేఖ ఉత్సాహంగా జవాబిచ్చింది: "వస్తే రానీ. వర్షంలో తడవడమంటే నాకు హాయి!"

'వర్షంతో గంతులేస్తుంది కాబోలు!' నవ్వు కొన్నాడు.

"ఇన్నాళ్ళూ ఇంత అందమైన జుట్టుని మంగలికత్తికి ఎరచేసి నామరూపాలు లేకుండా చేస్తున్నావా, మల్లిఖ్ బావా? ప్చ్!" అంది హాస్యంగా నిట్టూరుస్తూ.

విసురుగా వీస్తూన్న గాలికి చెదిరిపడుతూన్న జుట్టును వెనక్కు తీసుకొని చుట్టూ కలయ జూస్తూ, 'వెంట ఎవరూ లేకుండా బిందె తీసుకు బయల్దేరావు. కనుచూపుమేరవరకూ ఎవడూ లేడు. నేనుగాక మరొక డెవడైనా ఉంటే ఈ సమయంలో ఏమైనాచేస్తే నీకు దిక్కెవడు?" అన్నాడు, సురేఖవంక అదోలా చూస్తూ.

"తమకూరి ఆడపడుచుని ఏదో చేసే దుర్మార్గు డెవడూ లేడు మా ఊళ్ళో. పరాయి కుక్కల కేమైనా ఉందేమో ఆ దుర్బుద్ధి, నాకు తెలి యదు. ఉంటే శాస్తి చేయించుకొంటాడు." సురేఖ స్వరం తీక్ష్ణంగా ఉంది. ముకు పుటాలు అదురుతున్నాయి.

మల్లిఖ్ ముఖం వివర్ణమైంది. ఈ గడుసు పిల్ల ఏడ్పుముఖం పెడితే చూడాలని ఏదో పథకం వేసుకొని నాందిగా అన్న మాటలకు తానే ఏడ్చే పరిస్థితి కలిగింది. 'ప్చ్! చేతకానివాణ్ణి!' వడివడిగా కాలువకేసి వెడుతూన్న సురేఖను చూస్తూ బొమ్మలా కూర్చుండిపోయాడు.

ఎవరో తరుముకొస్తున్నట్టు పెద్ద పెద్ద చినుకులతో వర్షం వచ్చింది. కొద్దిసేప ట్లోనే పూర్తిగా తడిసిపోయాడు. ఒడ్డు జారితే తిప్పలు అనుకొని జోళ్ళు చేతబట్టుకొని లేచాడు. సురేఖ బిందె నింపుకొని వస్తూంది.

(సశేషం)

'ఈసారి ముందు నేను పడలా. నిచ్చెనే ముందు పడింది. ఆపైన నేను పడ్డాను' చిత్రం—ఎమ్. సాంబు (మద్రాసు-5)



# విశ్వేశ్వరి

(క్రిందటి సంచిక తరువాయి)

మౌనంగా నడక సాగించాడు. వెనుకనుంచి సురేఖ కేకలు వినిపించాయి. ఆగి చూశాడు.

"మల్లిక్ బావా, కాస్త ఆగుమా!" అంది జాలిగా.

"ఎందుకో?" అన్నాడు వెళ్ళిపోతూ.

దగ్గరికి వచ్చింది సురేఖ. "ఛీ, పాడు వాన! చీరంతా తడిపేసింది. నడవనీకుండా కాళ్ళకి బంధమైపోయింది. కొంచెం బిందె తీసుకో, మల్లిక్ బావా" అంది.

ఒంటికి హత్తుకుపోయిన దుస్తుల్లో సురేఖ అవయవాల సొంపు కొట్టవచ్చినట్టు అగుపడుతూంది. ప్రయత్నపూర్వకంగా మనసును నిగ్రహించుకొంటూ, "వర్షంలోనే యికదూ? ఇక నేం! వర్షధారలో జలకా లాడమ్మాయీ! ఆడూ, పాడూ! గంతులెయ్యి" అన్నాడు సాగదీస్తూ.

"తర్వాత ఎన్నైనా అనుపు గాని, బావా, బిందె తీసుకో."

"ఊఁ, నా జోళ్ళు తీసుకో." సురేఖ కుడిచేతికి జోళ్ళు అందించి, ఆమె ఎడమ చంకలోని బిందె భుజంమీది కెత్తుకొని నడక సాగించాడు మల్లిక్.

మల్లికార్జునుడి మనసు ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. సురేఖచేత తన చెప్పులు మోయించ గల అవకాశం కల్పించిన వరుణదేవునికి మనసారా కృతజ్ఞతలు తెలుపుకొన్నాడు.

విశ్వేశ్వరి కొడుకునూ, సురేఖనూ చూచి, "హవ్వాహవ్వా! పూర్తిగా తడిశారు పిల్లలు!" అంది. తిరిగి, "నీళ్ళకు వెళ్ళావేమ, సురేఖా?" అంది సురేఖను.

మల్లికార్జునుడు బిందె దించి, "నీ కొడుకు చేత బిందె సేవ చేయించింది చూడు, నీ పోకిరి కోడలు!" అన్నాడు నవ్వుతూ.

నడ్డికి చేతులు పెట్టుకొని సురేఖ వంక తిరిగాడు. "అంత దూరంనుండి బిందె మోసుకు వచ్చాను వర్షంలో. ఏమిస్తావ్, ప్రతిఫలం?" అన్నాడు సురేఖవంక ఓరగా చూస్తూ.

చిప్పగా నవ్వింది సురేఖ. "నువ్వు బిందె మోశావు. నీ జోళ్ళు నే మోశాను. దాని కది సరిపోయింది. నీ కిచ్చేందుకు ఏం మిగల్లేదు నువ్వు!"

"ఎవరికి ఏం రావాలో తర్వాత మాట్లాడు కొందురు గాని ముందు బట్టలు మార్చుకోండి." కొడుక్కు లాగీ, తువాలూ ఇచ్చి సురేఖను ఇంట్లోకి తీసుకుపోయింది విశ్వేశ్వరి.

మల్లిక్ బట్ట తుడుచుకొని బట్టలు మార్చాడు. విశ్వేశ్వరి గదిలోకి వచ్చి, "గొడుగు వేసుకు వెళ్ళి మామయ్యా వాళ్ళతో చెప్పిరా, మల్లిక్—సురేఖ ఇక్కడికి వచ్చిందని. లేకపోతే వాళ్ళు కంగారు పడతారు" అని చెప్పింది.

మల్లిక్ గొడుగువేసుకొని టార్చి తీసుకొని బయల్దేరాడు. చీకటి పడింది. ఇంకా చినుకులు పడుతూనే ఉన్నాయి.

విశ్వేశ్వరి పెట్టెలోనుంచి తీసిచ్చిన కనకాంబరం పట్టుచీరా, బ్లూరంగు జాకెట్టూ వేసుకొంది సురేఖ. విశ్వేశ్వరి జడలు విప్పి జుట్టు తుడిచింది. కుంపటిలో నిప్పులుచేసి ముందర తెచ్చిపెట్టి, "కాచుకొంటూ ఉండు. కాఫీ చేసి తెస్తాను" అని చెప్పి వంట గదిలోకి వెళ్ళింది.

మల్లిక్ వచ్చాడు. "మామయ్య దారిలోనే ఎదురయ్యాడమ్మా. తన గారాల కూతుర్నీ, బంగారు బొమ్మనీ వరుణదేవుడు ఎత్తుకుపోయాడేమోనని ఆదరా బాదరాగా గొడుగేసుకొని టార్చి తీసుకొని పరుగెత్తి వస్తున్నాడు. 'ఏం కంగారు పడక్కర్లేదు, మామయ్యా! నీకూతుర్ని రక్షించి మా యింటికి తీసుకువచ్చాను' అని చెప్పి ఇంటికి పంపేసి వచ్చాను" అని చెప్పాడు-యథార్థానికి కొద్దిగా హాస్యం జోడించి.

"నాన్నేం పరుగెత్తి వచ్చివుండడు. నువ్వే 'పెద్ద శూరుడి పని చేశావు. చూడు, మామయ్యా' అని చెప్పేందుకు పరుగెత్తి వుంటావు!" వెంకెగా అంది సురేఖ.

"అయితే మామయ్యనే అడుగు!" తమాషాగా కళ్ళు చిట్లించాడు.

వెళ్ళి కుంపటిముందు కూర్చొన్నాడు మల్లిక్. కణకణలాడే నిప్పుల వెలుతుర్లో సురేఖ ముఖం ముద్దుగా అగుపడుతూంది. ముడివేయకుండా ఆరవేసుకొన్న పొడుగు వెంట్రుకలు భుజాలమీద జీరాడుతూంటే, ముంగురులు ఫాలంపై స్వేచ్ఛగా నర్తిస్తూంటే ముద్దు ముద్దుగా అగుపడు తూంది. సెగకు చేతులు కాచుకొంటున్న వాడల్లా సురేఖ ముఖం చేతుల్లోకి తీసుకొని, కొంటెగా నవ్వాడు— "నా చేతులు ఎంత వెచ్చగా ఉన్నాయో చూడు!" అంటూ.

"ఉష్! అత్తయ్య చూస్తే ఏమంటుంది?" భయంగా, విసుగ్గా నవ్వింది.

"ఏమంటుందో అడిగి చూడు!"

"ఫో, ఎక్కడో! మరీ కొంటెతనం!"

రెండు కప్పుల్లో పొగలు గక్కుతూన్న కాఫీ తెచ్చింది విశ్వేశ్వరి. "తీసుకోండర్రా, పిల్లలా! వర్షంలో చాలా కష్టపడ్డారు" అంటూ నవ్వి, చెరో కప్పూ అందించింది.

ఉరుములు మెరుపులతో ఇంకా వర్షం వస్తూనే ఉంది. విశ్వేశ్వరి పక్కన పడుకొన్న సురేఖ గుండె దడ దడ లాడుతూంది ఉరుము ఉరిమి నప్పుడల్లా. విశ్వేశ్వరి గాఢ నిద్రలో ఉంది. ఆ పక్కనే మంచంమీద పడుకొన్నాడు మల్లిక్.

పెద్ద చప్పుడుతో రాళ్ళ గోడ కూలినట్టు మేఘం గర్జించింది. భయంతో లేచి కూర్చొంది సురేఖ. ఇంకా నిద్ర పట్టని మల్లిక్‌తో— "అబ్బా, ఎంత చప్పుడు! ఎంత భయం వేసిందీ! అబ్బా, నా గుండె ఎలా కొట్టుకుంటుందో చూడు, మల్లిక్ బావా!" అంది కంపిత గాత్రంతో.

"నా దగ్గర స్టెతస్కోపంటి సాధనాలేం లేవు నీ గుండె ఎలా కొట్టుకుంటుందో చూట్టానికి! ఏమైనా చెయ్యే పెట్టాలి!" నవ్వుతూ దిండులో ముఖం దాచుకొన్నాడు.

"ఛీ! మోటు మనిషి ఎక్కడో!"

ఫెళ ఫెళ ఫెళా మంది బయట. సురేఖ కెవ్వున కేకపెట్టి విశ్వేశ్వరిని కౌగలించుకొంది.

మల్లిక్ మంచంమీదలేచి కూర్చొని, "అర్జునః ఫల్గుణః, పార్థః....." అని చదవ సాగాడు. ఆ సమీపంలోనే ఎక్కడో పిడుగు పడింది.

విశ్వేశ్వరి మేల్కొని, "కొంచెం దూరం జరుగమ్మా, సురేఖా! మరీ అలా కావలించుకు పడుకొంటే నాకు నిద్ర పట్టదు. నీ మొగుడొస్తే అలాగే గబ్బిలంలా కరుచుకు పడుకొందువుగాని" అంది నవ్వుతూ.

"ఫో, అత్తయ్యా!" సిగ్గుతో ముఖం కప్పుకొంది. వికసిత కన్నె హృదయాన్ని గిలిగింతలు పెట్టే మాటలు! మధుర స్వప్నాలలో తేలి పోయింది సురేఖ.

ఉదయం లేచి ముఖం కడుక్కొని కాఫీతాగి ఇంటికి వచ్చింది సురేఖ. కూతుర్ని చూచిన రామకృష్ణ ముఖం పాలిపోయింది. విశ్వేశ్వరికి కొడుకు పుట్టినప్పుడు బారసాలకు రాణీ చీరా రవికా తీసికెళ్ళాడు. ఆ దుస్తుల్లో కన్నుల పండువుగా దర్శనమిచ్చింది విశ్వేశ్వరి. ఇప్పుడూ ఆ బట్టల్లో విశ్వేశ్వరి దర్శన మిస్తున్నట్టే ఉంది. "ఏమ్మా!" మెల్లగా గొణుక్కున్నాడు.

"ఏం, నాన్నా?" అంది సురేఖ ఆశ్చర్యపోతూ.

కుమారి
సూగూరి శాంతాదేవి

"ఏం లేదమ్మా, ఏం లేదు." రామకృష్ణ గబగబా బయటికి వెళ్ళిపోయాడు.

**4**

మర్నాడు వారికి తిరుపతి ప్రయాణం. ప్రయాణానికి బట్టలు సూట్‌కేసులో సర్దుకున్నాను. ఉదయం భోజనానికి పిలిచింది. కాని తినకుండా వెళ్ళి పేపరు చూస్తున్నాను. మౌనంగా అన్నం కలిపి తినేసాను.

"ఆ దారిలో వారలో కలుస్తారు. ఊరు వెళ్ళేవాళ్ళు. వారు వచ్చి తిన్నాక ఇద్దరం పెళ్ళికొడుకు నావి" అంది విశ్వేశ్వరి.

వారు వచ్చి వెళ్ళిపోయింది.

"నాకు ఉదయం మహాలక్ష్మి కబురు పెట్టింది, రెండు ఉత్తరాలు వచ్చాయి. నిన్న ఉదయం అమ్మాయికి నచ్చిందట. దాక్టరు పెళ్ళి ప్రాక్టీస్ పెట్టాలనుకుంటున్నాడట. అన్నీ పిలిచి కూడా పెళ్ళి. మైనా మహాలక్ష్మి అప్పుడు దగ్గర ఉంటుంది. పెళ్ళి కూడా కుదిరిపోయినట్టే. అంతా ఇప్పుడే ఆలోచించి రామకృష్ణ మాటాడాలి అని పెట్టుకోవాలనే ఉద్దేశ్యం ఉన్నట్టుంది. దానికి వాళ్ళు ఒప్పుకుంటారనే అనుకుంటున్నా. సురేఖ అదృష్టవంతురాలు. అమ్మాయి రూపం, గుణం!" అని విశ్వేశ్వరి.

"సురేఖ ఇష్టపడుతుందా అసలు?"

"అసలు ఏం లోపముందని ఇష్టపడదు?" అంది విశ్వేశ్వరి, పాలిపోయిన కొడుకు ముఖం చూస్తూ.

మల్లిక్ వంటింట్లో నుంచి బొమ్మలు పట్టుకుని వచ్చాడు.

"అమ్మా, అందులో ఏమైనా కనిపించలేదా?" అడిగింది విశ్వేశ్వరి. పదిహేను రోజులు ఆగి పెళ్ళి చేసేద్దాం. కొడుకు బుద్ధి తెలుసు!

**5**

సాయంకాలం ఆఫీసు గదిలో ఏవో కాగితాలు చూసుకుంటున్నాడు రామకృష్ణ. గదిలోకి వచ్చిన సురేఖ అమిత శీఘ్రంగా అడుగులు వేసి రావడం చూసింది.

"ఏం, తల్లీ?" అన్నాడు ప్రేమగా. ఆ పిల్ల హృదయాన్ని కదిలించింది.

"నాన్నా....." అంటూ ఏడుస్తూ ఆగిపోయింది.

"ఇలా రా, తల్లీ! వచ్చి కూర్చో." కుర్చీ చూపిస్తూ అన్నాడు.

సురేఖ అలాగే నిల్చుని, "నాకీ పెళ్ళి ఇష్టం లేదు, నాన్నా" అంది వెక్కిళ్ళతో.

నిలువునా తెల్లబోయాడు రామకృష్ణ. "ఏమిటి, సురేఖా? మీ అమ్మ నీ ఇష్టం అడిగి చెప్పిందే?"

"అమ్మతో చెప్పాలని చెప్పబోయి భయపడిపోయింది, నాన్నా. అమ్మ గుణం నీకు తెలియంది కాదుగా? ఏదన్నా ఎదురు చెప్పితే రెండు రోజుల పాటు మాట...

## జరిగిన కథ

మనసారా ప్రేమించిన విశ్వేశ్వరిని శాఖాభేదం కారణంగా పెళ్లాడలేక పోయాడు రామకృష్ణ. మనసును సమాధానపరుచుకుని సోదరీభావం పెంపొందించుకున్నాడు....విశ్వేశ్వరి కొడుకు మల్లిక్, రామకృష్ణ కూతురు సురేఖ. ఇద్దరూ ఇద్దరే గడుసు పిల్లలు. చదువుకోసం కాలేజికి వెళ్ళింది సురేఖ. మల్లిక్ ఆ ప్రాంతాల లోనే ఉన్నాడు. హఠాత్తుగా వాన వచ్చింది

కూరలో ఉప్పు తక్కువ అవుతుంది. మౌనంగా ఊరుకోండి అమ్మ అంగీకారంగా భావించింది."

రామకృష్ణ లేచి కూతురి దగ్గరికి వచ్చాడు. భుజం మీద చెయ్యేసి అడిగాడు లాలనగా. "అత డిలో ఏం లోపముందని ఇష్టం లేదమ్మా? అందుకే పెద్దల సంబంధం. పైగా మీ అమ్మ మెచ్చిన సంబంధం!" అన్నాడు.


సురేఖ కళ్ళనిండా నీళ్ళు నింపుకొంది గాని ఏం మాట్లాడలేదు.

"ఛ! కళ్ళ నీళ్ళు పెడతా వెందుకు? నీకు ఇష్టం లేకపోతే నీ పెళ్ళి నిర్బంధించేవాడు ఎవడున్నాడమ్మా? చెప్పండి బొమ్మలాటేం కాదు. నూరేళ్ళ జీవితం. నీ ఇష్టం లేకుండా ఏ ప్రయత్నం ఏదీ జరగదు. నీ మనసులోని మాట చెప్పు, రేఖా! నా దగ్గర సంకోచ భయాలెందుకమ్మా నీకు?"

అంత్రాడి పెట్టింది వాళ్ళ పెళ్ళి పెళ్ళి మీద సాంది. రామకృష్ణ హృదయం కదిలిపోయింది. సురేఖ తల వంచుకుని ఏడుస్తూ, "నీ ఇష్టం లేకపోతే

శనివారప్పేట కేశవస్వామి ఆలయ గోపురం

ఫోటో—కృష్ణగోపాల్ (ఏలూరు)


STATE CENTRAL LIBRARY HYDERABAD A.P.

## పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, (వేళ్ళు పొలుక పోయి పాదము నేలపై బెట్టలేక రాళ్ళు తగిలిన (తుళ్ళిపడువారు పైపూతగా వాడినచో (వేళ్ళతో వహా మాయంగ్యోయగల సంజీవి వెల పోస్టు ఖర్చులతో రు. 5—50 న. పై.

కొక్కొకము చిత్రపటములుగలదిరు.1—50

తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4—50

తెలుగు ఆంగ భాషాబోధిని రు.5—00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో

8, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1

వేసవిలో దాహానికి ఆరోగ్యకరమైన చల్లని పానీయం:

AN ACE PRODUCT

డ్రింకాల్‌నే

వాడండి!

పలురకముల పళ్ళరసములతో తయారుచేయ బడినది



★

వివిధ రకముల పళ్ళ రసములతో తయారైన అన్నిరకముల పానీయములు కూడా లభించును.

తయారుచేయువారు:

ఎంబ్రోసియా

క్యానింగ్ ఎంటర్‌ప్రైసెస్.

పోష్టుబాక్సునెం.543—విజయవాడ:3

సోల్ డిస్ట్రిబూటర్లు:

వి. ఎల్. సౌత్ ఇండియా ట్రేడింగ్ కంపెనీ,

(కె.వి. మంగారాం & కంపెనీకి డిస్ట్రిబ్యూటర్లు) శివాలయం వీధి, విజయవాడ—1.

SUVARNA


# విశ్వేశ్వరి

నిర్భయంగా చెప్పు. వాళ్ళకు క్షమార్పణ చెప్పుకొంటాను, పొరపాటు జరిగిందని. కాని ఇష్టం లేకపోవడానికి కారణా లేం కనిపించటం లేదు. నీ మనసు ఎవరిమీదైనా....'' అన్నాడు అనునయంగా.

సురేఖకు కొద్దిగా ధైర్యం చిక్కింది. ముఖం చేతుల్లో కప్పుకొని ''మల్లిఖ్.....బా.....వ'' అంది సిగ్గుగా.

''మల్లిఖ్ బావా?'' రామకృష్ణ ముఖం వివర్ణమైపోయింది. ''విశ్వేశ్వ రత్తయ్య నిన్ను తన కొడుక్కి చేసుకోడానికి అంగీకరిస్తుందా, అమ్మా?'' అన్నాడు కలవరపడుతూ.

''.......''

''సరే. అడిగి చూస్తాను.'' ఉత్తరీయం తీసి భుజంమీద వేసుకొన్నాడు.

''నేనూ వస్తాను, నాన్నా!'' సురేఖ ఉత్సాహంగా అంది.

''దా. మీ అమ్మకి అనుమానం కలగకుండా పూలూ, పళ్ళూ తీసుకురా.''

అంతవరకూ గది బయట ఉండి తండ్రీ కూతుళ్ళ సంభాషణంతా విన్న మహాలక్ష్మి గబగబా వెళ్ళి సజ్జలో పూలూ, పళ్ళూ పెట్టి కూతురికి ఇస్తూ, ''విశ్వేశ్వ రొదిన మనస్సు నాకు తెలుసు. నా బిడ్డకు అన్యాయం చేయదు. వెళ్ళి రండి. ఆ దైవమే తోడు'' అంది కళ్ళొత్తుకొంటూ.

''నీకు తెలియదు, నీకు తెలియదు. విశూ మనసు నాకు తెలుసు.'' బాధగా గొణుక్కొన్నాడు రామకృష్ణ.

''మధ్యాహ్నం ఊరికి వెళ్ళుతా నన్నవాడు ఇంతవరకూ ఇంటికి రాలేదు నీ మనసుడు. తింటూ తింటూన్న అన్నం వదిలేసి వెళ్ళాడు. కొంచెం ఊళ్ళోకి వెళ్ళిరా, నాన్నా!'' సంధ్య దీపం వెలిగించడానికి గుడి తలుపులు తెరిచిన శంకరాచారితో చెబుతూన్న విశ్వేశ్వరి రామకృష్ణా, సురేఖా కలిసిరావడం చూచి ఇంట్లోకి నడిచింది. విశ్వేశ్వరి వెనుకే వెళ్ళాడు రామకృష్ణ.

చటుక్కున విశ్వేశ్వరి చేతులు రెండూ పట్టుకొని ఉద్వేగంతో అన్నాడు రామకృష్ణ : ''ఒక నాడు ఈ చేతులే నా హృదయాన్ని నలిపేశాయి. ఈనాడు ఈ చేతుల్లోనే అపురూపంగా పెంచుకొన్న నా సురేఖని పెడుతున్నాను. కరుణిస్తావో, కాఠిన్యం చూపుతావో? కానీ, దాని లేత మనసు నలిగిపోవడం నేను చూడలేను. కడుపు తీపి నాకు తెలుసు. నీకూ తెలును!''

దిగ్భ్రమ చెందింది విశ్వేశ్వరి. ''ఏం జరిగింది, రామకృష్ణా?'' అంది అత్యాశ్చర్యంతో.

''నా బిడ్డను నీ కొడుక్కి చేసుకోవాలి. సురేఖ 'మల్లిఖ్ బావనే చేసుకుంటా' నంటోంది.''

''సంగతి ఇదన్నమాట? సురేఖకి పెళ్ళి అని చెప్పితే నీ అల్లుడు తింటూన్న కూటిలో నీళ్ళు పోసి లేచిపోయాడు. ఇంతవరకూ పత్తాలేడు!'' అంటూ తేలిగ్గా నవ్వింది.

''ఓహో, అలాగా? మన యింటి ముందు నుంచే మూడుసార్లు తిరిగాడు గాని ఇంట్లోకి రాలేదు. నేను పిలుద్దామనుకొన్నాను గాని వచ్చిన బంధువులతో మాట్లాడుతుంటే వీలు పళ్ళేదు.'' రామకృష్ణ ఆశ్చర్యంతో అన్నాడు.

''అత్తా, ప్రసాదం పట్టు.'' ప్రసాదం ఇవ్వడానికి వచ్చిన సురేఖను ప్రేమగా దగ్గరికి తీసుకొంది విశ్వేశ్వరి. ''ఇదన్నమాట సంగతి! పూర్వ జన్మలో చండికా, ఉద్దాలకుడూ మీరేనేమో? పైకి వాదులాడు కొన్నట్టే ఉండి లోపల మనసు లెప్పుడు ఇచ్చేసుకొన్నారమ్మా? ఈ కాలం పిల్లల దంతా చిత్రం!'' అని నవ్వింది. ''మీ మల్లిఖ్ బావనే చేసుకో. నేను కాదంటానా?'' సురేఖ చెక్కిలిమీద సుస్మితంగా చరిచింది.

ఇంత తేలిగ్గా ఒప్పుకొంటుం దనుకోని రామకృష్ణ ఆనందానికి అవధుల్లేవు.

వరండాలో తారట్లాడుతూన్న కొడుకును చూచింది విశ్వేశ్వరి. ''కన్నెపిల్ల మోహంలో చిక్కి కలవరపడుతున్న మీ మల్లిఖ్ బావొచ్చాడు చూడు, అవతల. వెళ్ళు. ప్రసాదం ఇచ్చి శుభ వార్త చెవిని వెయ్యి'' అంది చిరుహాసంతో.

పెళ్ళికూతురులా తలవంచుకొని తడబడుతున్న నడకతో బయటికి వెళ్ళింది సురేఖ.

''ఆనాడు ఇదే నిర్ణయం మన విషయంలో తీసుకొనివుంటే ఎంత బాగుండేది, విశూ? నాకీ వ్యథాభరితమైన జీవితం సంప్రాప్తించేది కాదుగా?'' వేదనా స్వరంతో అడిగాడు రామకృష్ణ.

''దేశకాల పాత్రల ననుసరించి విషయ స్వరూపం మారిపోతూ ఉంటుంది. ఇరవయ్యేళ్ళ నాటి మాట. ఆనాటి నా పాత్ర ఎట్టిది? తల్లి తండ్రుల చాటు బిడ్డను. వారు చూపించిన దారి పట్టి పోవలసిన దాన్ని. స్వతంత్రించి ఏ నిర్ణయమూ తీసుకోలేకపోయాను.

''ఇప్పటి నా బాధ్యత ఎట్టిది? నా సంతానం సుఖశాంతులే ఆశించవలసినదాన్ని. ఎట్టి పరిస్థితి లోనూ తన సంతానం దుఃఖించడం చూడలేదు మాతృ హృదయం. అందుకే వాడు కోరిన పిల్లను కోడలుగా అంగీకరించాను.

''జీవితానికి ఒక అర్థమూ, పరమార్థమూ ఏర్పడాలంటే ఒక్కోసారి జీవన సౌఖ్యాన్నే త్యజించ వలసి వుంటుంది. నా జననీ జనకులపట్ల నా కర్తవ్యమూ, నా పతి దేవునిపట్ల నా సతీ ధర్మమూ, నా సంతానంపట్ల తల్లిగా నా బాధ్యతా సంపూర్తిగా నెరవేర్చా ననుకొంటు న్నాను. నా అంతిమ ఘడియల్లో ఇదే సంతృప్తి నాకు మిగులుతుంది. చాలు.'' సంతృప్తిగా, నిండుగా నవ్వింది విశ్వేశ్వరి. ★